



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

## ఖమ్మం గుమ్మంలో

# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు

### ఈ నెల 30 నుండి 6వ జాతీయ 'మహిళా క్రికెట్ లీగ్'

- 12 రాష్ట్రాల నుంచి తరలిరానున్న మహిళా క్రికెటర్లు
- ముఖ్య అతిథులుగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రముఖ వైద్యులు డా.కూరపాటి ప్రదీప్‌కుమార్

**ఖమ్మం స్పోర్ట్స్, మే 28-కెరటం న్యూస్:**

ఖమ్మం గుమ్మంలో మరో అతి పెద్ద మహిళా క్రికెట్ లీగ్‌కు వేళ్కెంది. వరుసగా ఆరోసారి మహిళా క్రికెట్ లీగ్ పోటీలకు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికైంది. తెలంగాణ విమెన్స్ టీ20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ మెగాటోర్నీకి మొత్తం 12 రాష్ట్రాలనుండి మహిళా క్రికెటర్లు పాల్గొననున్నారు. పూర్తిగా ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో తళుకులీనే క్రికెట్ పోటీలను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందని నిర్వాహకులు వెల్లడిస్తున్నారు. ఈ నెల 30న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మిగతా 2లో..

## రాజకీయాల్లో శాశ్వత బ్రాండ్

# నందమూరి

- దేశం యావత్తు గర్వించదగ్గ మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్
- దూరమై ఏళ్లు గడిచినా తెలుగు వారి గుండెల్లో నిలిచిన ఘనుడు
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నైజం కలిగిన వ్యక్తి
- ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో మాజీ ఎంపీ పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, మే 28- కెరటం న్యూస్:**

రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశం యావత్తు గర్వించదగ్గ మహనీయుడు.. మహానుభావుడు నందమూరి తారక రామారావు అని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సుమారు 300 భారీ కార్ల ర్యాలీతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మం, వైరా, సత్తుపల్లి, దమ్మపేట, పాల్వంచ, మణుగూరు తదితర ప్రాంతాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎన్టీఆర్ దూరమై ఏళ్లు గడిచినా తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఘనుడని పేర్కొన్నారు.

మిగతా 2లో..





### పార్లమెంటు భవన ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవకపోవడం

# అవమానకరం

- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం
- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పోరాటాలు ఉధృతం చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

2లో



# ఖమ్మం గుమ్మంలో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి..)

పువ్వాడ అజయ్‌కుమార్, తెలంగాణ విమెన్ టీ. 20క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ డా. కూరపాటి ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండీ మతిన్ వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్, డయ్యూ%--%డామన్, మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మహిళా క్రికెటర్లు, టీం మేనేజర్లు, టీం కోచ్‌లు తరలిరానున్నారు. ఖమ్మంలో జరిగే పోటీల్లో పాల్గొనే వారికి వసతి, భోజన ఏర్పాట్లు, డ్రస్సులు యువం ఫౌండేషన్ ఛైర్మన్ డా. ప్రదీప్‌కుమార్ అందజేస్తారని ఆర్గనైజర్ మతిన్ మీడియాకు వెల్లడించారు. ఈ మెగా టోర్నీకి ఏడబ్ల్యూసీఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, సీనియర్ మహిళా క్రికెటర్లు పాలకుర్తి ఝాన్సీ, వి. వినోద, పద్మ, రాధిక, కల్యాణి, ప్రశాంతి, శివ, విజయ్ చౌదరి తదితరులు పాల్గొంటారని టోర్నీ ఆర్గనైజర్ వెల్లడించారు. యువం జిల్లా కన్వీనర్ రాజా టోర్నమెంట్ నిర్వహణలో ఉంటారని అన్నారు. తెలంగాణ జట్టుకు ఝాన్సీ, వినోద, శివ కోచ్‌లుగా ఉంటారని టోర్నీ ఆర్గనైజర్ ఎండీ మతిన్ వెల్లడించారు. సాయంత్రం 4.30 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు టోర్నమెంట్‌లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని క్రికెట్ ప్రేమికులు జాతీయ స్థాయి మహిళా క్రికెట్ లీగ్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాజకీయాల్లో శాశ్వత బ్రాండ్ నందమూరి

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఎంతో మంది ముఖ్యమంత్రులు పనిచేసిన ఎన్టీఆర్ పరిపాలన తీరు ప్రత్యేకం అన్నారు. అందుకే రాజకీయాల్లో శాశ్వత బ్రాండ్ గా ఎన్టీఆర్ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఎంత దూరమైన వెళ్లే నైజం కలిగిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. సినిమాల్లో ఆయన వేసిన పాత్రలు తనకెంతో ఇష్టమని మరీ ముఖ్యంగా దేవుని పాత్రలు తనను ఆకట్టుకునేవి అని తెలిపారు. దేవుడంటే ఎన్టీఆర్ ల ఉంటాడేమోనని అనిపించేద న్నారు. ప్రతిఒక్కరూ ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్



మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, డాక్టర్ కోటా రాంబాబు, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, నారపోగు వెంకట్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్ తదితరులు ఉన్నారు.




# పార్లమెంటు భవన ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవకపోవడం అవమానకరం

**ఖమ్మం, మే 28-కెరటం న్యూస్:**

నూతన పార్లమెంట్ భవన ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవకపోవడం అవమానకరమైన విషయమని, ఎందుకు రాష్ట్రపతిని పిలవలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం పాలేరు నియోజకవర్గ సమావేశంలో తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ప్రారంభంలో ప్రతిపక్షాలకు కూడా సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని, 19 పార్టీలు బాయ్ కాట్ చేసినా సరే అత్యంత దుర్మార్గంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం, దానిని వెనక నుండి నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ ఈ దేశాన్ని మత రాజ్యాంగ మార్చేందుకు కుట్రలు చేస్తున్నాయని, అందుకే రాజ్యాంగాన్ని కూడా మార్చే ప్రయత్నం చేస్తున్నారని, పాత రాచరిక వ్యవస్థను తీసుకువచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో వారి విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ మతతత్వ విధానాలను వెనక్కి కొట్టేందుకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో లాగా దేశం నుంచి కూడా బిజెపిని తరిమేసే సమయం ఆసన్నమైందని, మతోన్మాద రాజకీయాలు యిక మీదట సాగవని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూన్, జూలై నెలల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు కొమ్ము శ్రీను, కె. వి. రెడ్డి, నియోజకవర్గ నాయకులు అంగిరేకుల నరసయ్య, రామారావు, తోటకూర రాజు, గంగాధర్, పొన్నెకంటి సంగయ్య, కృష్ణ, నాగేశ్వరరావు, వీరన్న, సురేష్, కట్టెకోల వెంకన్న, తమ్మినేని వెంకట్రావు, రంజాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పాలన విస్మరించిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుదాం

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల**

**-సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజవంతం చేయండి**

**-ప్రజాగర్జన గోడ పత్రాలను ఆవిష్కరించిన సిపిఐ నాయకులు**

చింతకాని, కెరటం న్యూస్



పాలన విస్మరించిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ గోడ పత్రాలను ఆదివారం నాగిలిగొండ గ్రామం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజలో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై ప్రజలకోసం కాకుండా కార్పొరేట్లకు కోసం పనిచేస్తున్న మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విఓఏల సమస్యలను పరిష్కరించాలని, అందరికీ న్యాయం జరిగేలా ప్రజాపాలన సాగించాలని కోరారు. రాష్ట్ర వ్యాపితంగా జరిగిన ప్రజాపోరు యాత్ర స్ఫూర్తితో, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వరంగ సంస్థలపరిరక్షణ , రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా కొత్తగూడెంలో జూన్ 4న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, మండల కార్యవర్గ సభ్యులు పదిమల వెంకటనరసయ్య, శాఖ కార్యదర్శి కోపెల విజయ్,నాయకులు %ంఎ%. చిన్నజాన్, పంది శేఖర్,పంది పుల్లయ్య,చాట్ల రమేష్, హరికోట్ల భాస్కర్, దమ్మాలాపాటి శ్రీను,వజీర్, పిలిప్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర లోని పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి

మధిర, కెరటం న్యూస్



మధిర లోని సాయి నగర్ కాలనీ నందు పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. రాత్రి సమయంలో వచ్చి అక్కడ ఉన్న పూల కుండీలను పగలకొట్టి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఫ్లెక్సీలు చింప్ర్తేంండ్గా చుట్టుపక్కల వాళ్ళు అరవగా వెంటనే అక్కడ నుండి పరారయ్యారు అని స్థానికులు చెప్పారు. ఈ విషయంపై పొంగులేటి శ్రీనన్న అనుచరులు మండిపడ్డారు. పిరికిపందలు లాగా కాంప్ కార్యాలయం మీద దాడి చేయడం కరెక్ట్ కాదు అని అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేస్తాం అని తెలిపారు.

# దెందుకూరు గ్రామంలో ఘనంగా నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలు

మధిర, కెరటం న్యూస్




దెందుకూరు గ్రామంలో భారత రాష్ట్ర సమితి (టిఆర్ఎస్ పార్టీ) గ్రామ శాఖ ఆధ్వర్యంలో (అన్న) నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వందోవ జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఎన్టీ రామారావు గారి గొప్పతనాన్ని గురించి వివరించారు బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలకు తన వందో శతజయంతి రోజున ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమెరినేని వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లూరు శ్రీనివాసరావు, మాదల శరత్ బాబు, కార్యదర్శి ఉద్దండు, గుర్రం భాస్కర్ రావు, కోదండ రామస్వామి దేవాలయం చైర్మన్ చల్లా వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకులు గాలిబ్ సాహెబ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు రామారావు, పగిడిపల్లి రాములు, కందుకూరు నాగబాబు, గుర్రం అచ్చయ్య, నిడమానూరు శ్రీనివాసరావు, చావా శ్రీను, బ్రహ్మయ్య, వార్డు సభ్యులు కొల్లూరు బాబు, నూతలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చెయ్యండి




**ఐఎఫ్టీయూ**

ఖమ్మం టౌన్, కెరటం న్యాయ

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టీ యూ) అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఖమ్మం జిల్లా 3వ మహాసభలను జయప్రదం కోరుతూ ఈరోజు ఖమ్మం పట్టణంలోని ఖానాపురం బల్లేపల్లి ఏరియాలో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా కూడా కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారాని ప్రపంచంలో దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరం అయిందని, ఈ పరిస్థితులలో మోడీ ప్రభుత్వం కార్మికులు సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులపై దాడి చేస్తుందని, ఇప్పటికే దిగజారిన దేశయ డిమాండ్ ను మరింత దిగజారుస్తుందని, మరోపక్క కార్మికులు భరింపరాని కష్టాలకు దోపిడికి గురి అవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చారని అన్నారు. దీనిలో భాగంగా కార్మికుల హక్కులను కాలరాశి వేయడం కార్మికులను ఇస్తాను సారంగా తొలగించడానికి యజమానులకు అవకాశం కల్పించడం నాలుగు లేబర్ కోడ్ లా ద్వారా పూనుకున్నదాని 8 గంటల నుండి 12 గంటల పనిని మళ్లీ కొనసాగించడానికి ఈ లేబర్ కోడ్ లా ఉద్దేశం అని అన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితులలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఖమ్మం జిల్లా మాసభను జూన్ 1 నాడు ఖమ్మం పట్టణంలో జరుగు తుందని ఈ యొక్క మహాసభకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ పటేల్, బోడ నాగేశ్వరరావు, మోహన్ రావు, గంగుల శ్రీను, సైదులు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకల్లో పాల్గొని నివాళు లర్పించిన తుమ్మల, సండ్ర



సత్తుపల్లి, కెరటం న్యూస్

సత్తుపల్లిలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి శత జయంతి వేడుకల్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించి పట్టణంలోని స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారుమాట్లాడుతూ 'విశ్వ విఖ్యాత నటుడిగా, పరిపాలనాదక్షుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన మహానుభావుడు ఎన్టీఆర్ గారు అన్నారు. ఎన్టీఆర్ గారు పేదల పెన్నిధి. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు ఇళ్ల ఇచ్చారు. ఎందరో యువతకు ఆదర్శంగా నిలిచిన నేత. ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం. వారి ఆశయాలను సీఎం కేసీఆర్ పాటిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకి మనమిచ్చే ఘనమైన నివాళి' అని అన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

చింతకాని, కెరటం న్యూస్





మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం జరిగింది. రాజకీయాలకతీతంగా వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, అభ్యుదయవాదులు, మేధావులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బైపాస్ రోడ్డు మీద గల ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు రవి పార్టీ జెండాను ఎగరవేసినారు. నిర్వాణ కమిటీ సభ్యులు పసుపులేటి శ్రీనివాసరావు, నెల్లూరు రమేష్, కంచర్ల తిరుపతిరావు, ఏటుకూరు రవి తదితరులు పార్టీ సీనియర్ నాయకులను, దాతలను , వివిధ పార్టీల నాయకులను పూలదండలు , శాలవాలతోజిఘనంగా సన్మానించారు. అనంతరం భారీ ఎత్తున పులిహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ పార్టీల్లో ఉన్న ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అంబటి వెంకటయ్య, వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటేశ్వరరావు, గంటా నరేంద్ర కుమార్, చావా అరుణ్ కుమార్ ,ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు, అంబటి వెంకటి, కొమ్మినేని వెంకటేశ్వరరావు, అంబటి లచ్చయ్య, ఆలస్యం శంకర్, అంబటి రాజేంద్రప్రసాద్, కొండా గోపి,ఎల్లంపల్లి సతీష్, తుమ్మలపల్లి వెంకట్రావు,వంకాయలపాటి గోపాలరావు, నన్నక అప్పారావు, తోటకూర నాగేశ్వరరావు, పోవాలా రాంబాబు ఆలస్యం వెంకట్రావు, కోన సుబ్బారావు, వీర కోటి,బాబురావు, మేడా గురుస్వామి త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం (గ్రీవెన్స్ డే)ను రద్దు

ఖమ్మం, కెరటం న్యూస్

సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం (గ్రీవెన్స్ డే)ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం నిర్వహణ నేపథ్యంలో, అధికారులు పాల్గొనాల్సి ఉన్నందున మే 29న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం (గ్రీవెన్స్ డే) రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

### వెయ్యి మందికి అన్నదానం

నేలకొండపల్లి,కెరటం న్యూస్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను తెలుగు దేశం పార్టీ మండల కమిటీ, జూనియర్ ఎన్టీఆర్, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అనంతరం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తలసీల రాధాకృష్ణ, తులసి సుజన్, పావులూరు వెంకటేశ్వరరావు, గోగినేని వెంకట సీతారామారావు, అక్కినేని నాగేశ్వరరావు, మామిడి గోవిందు, నల్లమాసు మల్లయ్య, కిరణ్ కుమార్, కోలేటి మస్తాన్ రావు, శ్రీనివాసరావు, కొర్లకుంట కిరణ్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచి రాయపూడి నవీన్, మాజీ ఎంపీటీసీ సూరపనేని రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జి.వి.ఆర్, టౌన్ అధ్యక్షులు కొత్త రవి, ఉపాధ్యక్షులు జూలకంటి గోపి, కార్యదర్శి ఎస్కే మస్తాన్రావు, కోశాధికారి వెంకటేష్, ఎం సైదులు, ప్రధాన కార్యదర్శి పి సతీష్, శివ, సలహా దారులు పార్ధసారథి పుల్లయ్య, వరప్రసాద్, నాగులుమీరా పాల్గొన్నారు.

# బీజేపీ నిరుద్యోగ మార్చ్ హాస్యాస్పదం

### సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఉద్యోగాల పేరిట యువతీ యువకులను మోసం చేసిన బీజేపీ ఖమ్మంలో నిరుద్యోగ మార్చ్ హాస్యాస్పదంగా ఉందని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, కేంద్రప్రభుత్వ శాఖల్లో ఖాళీ అయిన 40 లక్షల ఖాళీలను కూడా భర్తీ చేయని అసమర్ధ పాలన బీజేపీది అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్వేష రాజకీయాలకు చోటు లేదని తెలిపారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం జరిగిన సీపీఐ(ఎం) సెంటర్ సెల్, ఖమ్మం నియోజకవర్గ సమావేశంలో నున్నా మాట్లాడారు. నిరుద్యోగ మార్చ్‌లో నిరుద్యోగులు లేరని ఉన్నదల్లా బీజేపీ రాజకీయ నిరుద్యోగులే అని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో పట్టుమని 10 ఓట్లు లేని బీజేపీ.. అధికారం కోసం లేని కలలు కంటుందన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఖమ్మం భవన నిర్మాణదారులకు కొత్త కూలీ రేట్లు

### ఖమ్మం సిటీ బిల్డర్స్ అసోసియేషన్ మరియు క్రెడాయి ఖమ్మం

వనం నాగయ్య, కెరటం న్యూస్



ఖమ్మం ఒక ఫంక్షన్ హాల్ లో ఖమ్మం సిటీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్ మరియు మరియు క్రెడాయి ఖమ్మ అధ్యక్షులు బండి జయకిశోర్ ఆద్యారం లో భవన నిర్మాణ దారులు పెద్ద యెత్తున సమావేశమయ్యారు ఖమ్మం పట్టణంలో ఈ నెల 6వ తారీకు నుంచి సుతార్లు వర్కర్స్ , మరియు మేస్త్రిలు కలిసి కూలీ రేట్లు పెరగాలని బంద్ చేయడం జరిగినది అట్టి పెంచిన కూలీ రేట్లు భవన నిర్మాణానికి చాలా బారంగా ఉన్నాయని భవననిర్మాణదారులతో చర్చించ కుండా ఏకపక్షంగా కూలీ రెట్లు పెంచారు దీనిపై పలు ధఫాలుగా అయా యూనియన్ నాయకులతో చర్చించి గతం లో ఉన్న రేట్లకు అదనంగా 12% పెంచి సుతారీ కూలీ కి 800/- నుంచి 900/- లకు మగ కూలీ కి 570/- నుంచి 640/- ఆడ కూలీ 550)- నుంచి 620/- పెంచాలని నిర్మాణ దారులు అయిన ఖమ్మం సిటీ బిల్డర్స్ అసోసియేషన్ మరియు క్రెడాయి ఖమ్మం ఏకగ్రీవంగా తీర్మనించారు కావున ఖమ్మం లో ఉన్న భవన నిర్మాణ దారులు అందరూ ది 28/5/2023 నుంచి పెరిగిన రేట్లను అమలు చేయాలని నిర్ణయించారు మరియు పనిగంటలు తగ్గితే దామాషా ప్రకారం తగ్గించి ఇవ్వవలెను

**8 గంటల పని విధానం ప్రకారం**

ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5:30 వరకు పని చేయాలని నిర్ణయించాము

ఈ కార్యక్రమంలో క్రెడాయి ఖమ్మం చైర్మన్ కొప్పు నరేష్, గౌరవ సలహా దారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దోసపాటి ప్రవీణ్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చేరుకమల్లి వెంకటేశ్వర రావు, తంగిల్లపల్లి శ్రీనివాస్, ఖమ్మం సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు క్రెడాయి ఖమ్మం సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మశాస్త్రం ఆమోదించబడిన దినమే పెంతుకొస్తు పండుగ



### ఘనంగా పెంతుకొస్తు పండుగ మహోత్సవం

### యావే సమాజ ప్రార్థన మందిరం పాస్టర్ పాలడుగు రత్నపాల్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పరిశుద్ధంగా జీవించే వారిమీదికే దేవుని పరిశుద్ధాత్మ వస్తుందని, వారే ఈ లోకంలో ఆయనకు సాక్షులుగా ఉంటారని, పరిశుద్ధాత్మ దిగివచ్చి, 'ధర్మంశాస్త్రం ఆమోదించబడిన దినమే పెంతుకొస్తు పండుగని' దీనిని పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను నమ్మినవారు ఆచరించాలని యావే సమాజ ప్రార్థన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరం రమణగుట్టలోని యావె సమాజ ప్రార్థన మందిరంలో ఆదివారం 'పెంతుకొస్తు పండుగ మహోత్సవంను' ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ పాలడుగు రత్నపాల్ బైబిల్ ను బోదిస్తూ... బైబిల్లో ద్వితీయోపదేశ కాండం 16:16 ప్రకారం పస్కా, పెంతుకొస్తు, పర్ణశాల పండుగలలో ఏటికి మూడుమార్లు ఆయన సన్నిధిలో కనబడవలెనన్నారు. ఇది ఆజ్ఞ అన్నారు. పెంతుకోస్తు పండుగ గురించి.. యావేలు 2:29, అపోస్టులలు 2:1,4, 1 కొరంథి 16:9, కొలస్సీ 2:16 వాక్యాలలో తెలియజేస్తుందన్నారు. బైబిలోని ప్రవక్తలు, యాషువ మెస్సీయా, శిష్యులందరునూ ఏడు పండుగలు, 7వ దినమైన సబ్బాత్(విశ్రాంతి)దినమును, నెలపొడుపుదినంతో పాటు ధర్మశాస్త్రమును ఆచరించారన్నారు. అలా అనుసరించువారే పరలోక రాజ్యానికి వారసులని బైబిల్ గ్రంథం స్పష్టం చేస్తుందన్నారు. కానీ బైబిల్లో లేని మానవ కల్పిత ఆచారాలను బోదిస్తూ అబద్దబోదను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలనచేసి సత్యమైన వాక్యాన్ని గ్రహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా భక్తి శ్రద్ధలతో సంఘ పెద్దలు, సువార్త సహకారాలు, విశ్వాసులు, యువకులు, చిన్నారులు యావె, మెస్సీయ్య పాటలు పాడి, ప్రార్థనలు చేసి ఆనందింపజేశారు. బైబిల్ వాక్యాలపై సందేహాలు ఉంటే ఈ 9989841107ను సంప్రదించాలన్నారు. ఈ పండుగ మహోత్సవంలో బాసిపంగు ప్రసాద్, సుజాత, మోదుగు మోసే, దానియేలు, కొరకొప్పుల డేవిడ్, సునీత, పాలడుగు అనిత, గడ్డం ఏబేలు, కలమ్మ, పాలడుగు సుధాకర్, అంబోజి జీవరత్నం, పావని, పౌలు, బొజ్జ వివేక్, వడ్లమూడి ప్రశాంత్, వంగూరి ఏలీయా, కుక్కల సామేలు, వరంగల్ సామేలు, రిబ్కా, రూతు, స్వరూప, పుష్పమ్మ, ఎస్తేరు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లి లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి, కెరటం న్యూస్



ఎండను సైతం లెక్కచేయకుండా పలు కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈరోజు కారేపల్లి మండలంలో మన ప్రియతమా నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైరా శాసనసభ్యులు శ్రీ లావుడియా రాములు నాయక్ కారేపల్లి క్రాస్ రోడ్ నందు అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రభ విలేకరి అనంతారపు వెంకటాచారిని పరామర్శించారు. కారేపల్లి పార్టీ కార్యాలయంలో ముగ్గురులబ్దిదారులకు 55500/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అనంతరం కారేపల్లిలో ఇంట్లో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న కొనకండ్ల సత్యనారాయణ, చెవుల వెంకటేశ్వరులను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన మేకల యాదగిరి తండ్రి వెంకటయ్యా చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బషీర్ దగ్గర కారు అపి సరదాగా టీ తాగుతూ ముచ్చటించారు. భాగ్యనగర్ తండా గ్రామములో అనారోగ్యంతో మరణించిన మాజీ ఉపసర్పంచ్ బానోత్ నంద పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన లావుడియా మంగిలాల్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. అప్పయ్యగూడెం పంచాయతీ తులసి తండా గ్రామానికి చెందిన వాంకుడొత్ సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూర్య తండాకు చెందిన అజ్మీర భద్రం అనారోగ్యంతో ఇంట్ల విశ్రాంతి తీసుకోవడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. పై కుటుంబాలను పరామర్శిస్తూ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ వారికి ఆర్థిక సహాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

**జోడో యాత్రతో దేశంలో మొదలైన మార్పు**

**పీపుల్స్ మార్చ్ తో రాష్ట్రంలో మొదలైన మార్పు**

**ఇప్పటికే 850 కిలోమీటర్లు, 26 నియోజకవర్గాల్లో పాదయాత్ర పూర్తి**

**మంచిర్యాల, జడ్చర్ల సభలతో కొత్త ఉత్సాహం**

**కలిసికట్టుగా కాంగ్రెస్**

**ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్**

ఖమ్మం బ్యూరో, మే 28, కెరటం న్యూస్

కాశ్మీర్ నుంచి కన్యాకుమారిదాకా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో గుండెలు అదరడం మొదలైంది. ఆసేతు హిమాచలం పాదయాత్ర చేపట్టి.. దేశాన్ని సమైక్యంగా ఉంచాలని పిలుపునివ్వడంతో పాటు.. ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎత్తిచూపుతూ.. ప్రజల్ని చైతన్యవంతం చేశారని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జీవేద్ చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తిగా జన నాయకుడు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలంగాణ నాలుగు చెరగులా హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పీపుల్స్ మర్చ్ పాదయాత్ర చేపట్టారని జావేద్ చెప్పారు. ఈరోజు రఘునాథ పాలెం మండలంలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు.

ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో మార్చి 16న మొదలైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఇప్పటి వరకూ 26 నియోజకవర్గాల్లో 850 కిలో మీటర్లు పూర్తి చేసుకుంది. మంచిర్యాల, జడ్చర్ల పట్టణాల్లో నిర్వహించిన పీపుల్స్ మార్చ్ బహిరంగ సభలు ప్రజల ఆశీర్వాదంతో అత్యంత విజయవంతం అయ్యాయన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకత్వం అంతా.. కలిసే ఉంది.. సమైక్యంగా ముందుకు కదులుతున్నారు.. అనే స్పష్టమైన సంకేతాలను భట్టి విక్రమార్క ఈ రెండు సభల ద్వారా చెప్పకనే చెప్పిందన్నారు.

రాజీవ్ గాంధీ సభా ప్రాంగణలో జరిగిన జడ్చర్ల సభలో.. వేదికపై రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నాయకత్వం మొత్తం.. ఏకతాటిపై నిలబడి.. 2023 ఎన్నికల శంఖారావాన్ని పూరించిందని చెప్పారు. మరో ఆరునెలల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఇందిరమ్మ రాజ్యమే.. అప్పుడు సకల తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు



కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాటలపై జనంలో రోజురోజుకు విశ్వాసం పెరుగుతోందిని జావేద్ వివరించారు.

ఇందిరమ్మ రాజ్యంలో రెండుగదులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు, రేషన్ షాపుల ద్వారా 9 రకాల సరుకులు, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత నిర్భంధ ఇంగ్లీషు విద్య, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ కార్డును రూ. 5 లక్షల వరకూ విస్తరించడం, గ్యాస్ ధరను రూ.500కే ఇవ్వడం, కూలీ బంధు పేరుతో భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పడం, కొత్త రేషన్ కార్డులు, ధరణి రద్దు చేయడం, రైతులందరికీ ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామనడం, ప్రభుత్వం గుంజుకుంటున్న అసైండ్ భూములు తిరిగి లబ్దిదారులకే ఉండేలా చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టమైన హామీలు ఇస్తుండడంతో.. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతోందని చెప్పారు.

అంతేకాక మరి కొద్ది రోజుల్లో భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం నగరానికి చేరుకోవడంతో పాటు.. ఇక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముగింపు మహాసభకు సన్నాహాలు చేస్తున్న తరుణంలో కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యంత బలీయంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని బలహీనంగా చూపే ప్రయత్నంలో మంత్రి పువ్వాడ అజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఏ పార్టీలేనివారు మరోవైపుగా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో గెలిచింది.. ఒక్కటంటే ఒక్కసీటు మాత్రమే. అదికూడా కన్నులొట్టపోయిన చందంగా గెలిచిన మంత్రి కూడా కాంగ్రెస్ గురించి మాట్లాడుతుంటే.. నవ్వాలో ఏడవాలో అర్థం కావడంలేదన్నారు. గత ఎన్నికల్లో గెలుపుసంగతి దేవుడెరుగు.. కనీసం డిపాజిట్లు కూడా తెచ్చుకోలేని బీజేపీ బండి సంజయ్ మాటలు చూస్తుంటే.. జాలేస్తోందన్నారు. ఏ పార్టీలో లేని నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ ఓటర్లను మాయ చేసేలా చెప్పే మాటల్ని ఎవరూ నమ్మేందుకు సిద్ధంగా లేరు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇక్కడ చేసిన నిరుద్యోగ గర్జన సభ ను దీనికి నిదర్శనం. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఈ సభకు పోటెత్తిన కార్యకర్తలు, ప్రజలు.. కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంత ఆదరణ చూపిస్తున్నారో అర్థమవుతుందని చెప్పారు.

ఖమ్మం నగరంలో జరగబోయో పీపుల్స్ మార్చ్ బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని ఈ రోజు రఘునాథపాళెం మండలంలోని కోయచెలక, కోటపాడు, తిమ్మపుడి, సూర్యతాండా, వీర్లపుడి, సహా పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పీపుల్స్ మార్చ్ సభ సమన్వయకర్త పసుపులేటి దేవేంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ మార్చ్ బహిరంగ సభ ఉద్దేశాలను, పాదయాత్ర లక్ష్యాలను ప్రజలకు వారు వివరించారు. అంతేకాక పీపుల్స్ మార్చ్ బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా బూత్ కమిటీలను నియమించడం, రాజీవ్ గాంధీ అన్ లైన్ క్విజ్ పోటీలో యువత పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నియోజకవర్గ యూత్ డిక్లరేషన్ ఇంచార్జ పసుపులేటి దేవేందర్ గారు, 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు , ఎంపిటిసి తెజవాత్ వెంకన్న ,రఘునాథపాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ , సత్యం బాబు , బిహెచ్ రబ్బానీ , మారం కరుణాకర్ రెడ్డి , కొంటేముక్కుల నాగేశ్వరరావు , కోయచలక గ్రామ అధ్యక్షులు మాధం శెట్టి హనుమంతరావు , చెరుకూరి సీతారాములు , ముత్తయ్య గారు,కోటపాడు గ్రామ సర్పంచ్ రమణ సుధాకర్ యాదవ్ , చిమ్మపుడి గ్రామ అధ్యక్షులు జోనాబోయిన పాపయ్య , తిరుమల్ భద్రారెడ్డి , సూర్య తండ గ్రామ అధ్యక్షులు నాగేశ్వరావుగారు , తెజవాత్ ఉపేందర్ , భూక్యా రామ్ దాస్ , బానోత్ శంకర్ , రాంక్య తండా గ్రామ శాఖ అధ్యక్షుడు బాణోత్ శివాలాల్ , బాల్ సింగ్ భూక్యా రమేష్ , చలమల రామారావు గారు, షేక్ గని పాషా గారు, వసీం, సయ్యద్ మహమూద్, గార్లపాటి మురళి, బానోత్ రమేష్, సాగర్ పాల్గొన్నారు.







# భద్రయ్యకు వద్దిరాజు ఘన నివాళి

వనం నాగయ్య, కెరటం న్యూస్

తమ సన్నిహితుడు, సమీప బంధువు భద్రయ్య దివ్య స్మృతికి వద్దిరాజు వంశస్తులు, బంధుమిత్రులు ఘన నివాళులర్పించారు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన భద్రయ్య కర్మకాండకు ఎంపీ రవిచంద్ర, వద్దిరాజు వంశస్తులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ సారయ్య, సమీప బంధువులు సుధాకర్, అశోక్ లు నివాళు లర్పించారు. తమ సన్నిహితుడు, సమీప బంధువు గోరంట్ల భద్రయ్య దివ్య స్మృతికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వారి వంశస్తులు, బంధుమిత్రులు ఘన నివాళులర్పించారు. తమిళనాడులోని కృష్ణగిరి సమీపాన ఈనెల 19వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. భద్రయ్య కర్మకాండ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు



మండలం రావిరాలలో ఆదివారం జరుపగా ఎంపీ రవిచంద్ర, వద్దిరాజు వంశస్తులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. భద్రయ్య ధర్మపత్ని లక్ష్మీ, కూతురు శాలిని, కుమారుడు రాహుల్, బామ్మర్ధి వద్దిరాజు శ్రీనివాస్-రజితలను ఎంపీ రవిచంద్ర,వారి వంశస్తులు పరామర్శించి, ఓదార్చారు. అన్ని విధాలా తాము అండగా ఉంటామని వారికి ధైర్యాన్నిచ్చారు. భద్రయ్య చిత్రపటానికి వద్దిరాజు కమలమ్మ, వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్- ఇందిరమ్మ, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ,వద్దిరాజు మోహన్-వాసవి, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు-పద్మ, వద్దిరాజు ఉమా మహేశ్వరి, వద్దిరాజు రమేష్, శీలం సత్యనారాయణ-లక్మీ, సంగిశెట్టి రాంమూర్తి-పద్మ,సమీప బంధువులు గంగుల సుధాకర్, గంగుల అశోక్, బోరిగం సోమయ్య తదితర ప్రముఖులు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ బానోతు నెహ్రూ రాథోడ్,ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్, సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ, మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల గాంధీ,కూసం శ్రీనివాసులు,శెట్టి రంగారావు,భద్రయ్య సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి,యాకుబ్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్స్ మర్రి రంగారావు,ధీకొండ వెంకన్న గౌడ్, సర్పంచులు, మామిడి శోభన్ బాబు, రాంమూర్తి,ఎంపీటీసీ పింగిళి శ్రీనివాస్ తదితరులు ఘన నివాళులర్పించారు.